# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 90 | పేజీలు : 08 | మంగళవారం | 07-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.



## ఇరాన్‌లో వైమానిక దాడులు

13 మంది మృతి

టెహ్రాన్‌కు నైరుతి దిశలో ఉన్న బహారెస్థాన్‌లోని నివాస భవనంపై దాడి

క్యాంపస్ పక్కనే ఉన్న సహజవాయువు కేంద్రంపై కూడా దాడి

వెల్లడించిన ఇరాన్ మీడియా



2

## త్వరలోనే నెరవేరుస్తాం



తులం బంగారం హామీపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

తులం బంగారం హామీని త్వరలోనే నెరవేరుస్తామన్న శ్రీధర్ బాబు

ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని వెల్లడి

2

## సీఎం కన్నుపడింది

సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం కన్నుపడిందని ఆరోపణ

భూములు కనిపిస్తే అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం

ప్రభుత్వం రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని విమర్శ

2



# ట్రంప్ 'నరకం' వార్నింగ్

2

### ఇరాన్ మైండ్ బ్లోయింగ్ కౌంటర్

1980 నాటి 'ఆపరేషన్ ఈగిల్ క్లా' పరాజయాన్ని గుర్తు చేసిన ఇరాన్

టెహ్రాన్‌లో బందీల విడుదల కోసం అమెరికా చేసిన విఫలయత్నం

ఇసుక తుపాను, సాంకేతిక లోపాలతో 8 మంది సైనికులను కోల్పోయిన అమెరికా

చరిత్రను గుర్తుచేస్తూ మరోసారి తప్పు చేయొద్దని పరోక్ష హెచ్చరిక

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. 'హార్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్ నరకాన్ని చూస్తుంది.. మీ వంతెనలు, పవర్ ప్లాంట్లను బాంబులతో లేపేస్తాం' అంటూ ట్రంప్ తనదైన శైలిలో చేసిన హెచ్చరికలకు ఇరాన్ గట్టిగానే బదులిచ్చింది. అయితే, ఈసారి



# విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన

ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి

త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేస్తామని వెల్లడి

బాసర ఆలయ అభివృద్ధికి రూ.220 కోట్ల మంజూరు చేసినట్లు పేర్కొన్న సీఎం

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ సర్కారు తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఈ జిల్లాను పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్నటువంటి ఆలయాలన్నింటిని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలో పలు



## ఏమైనా దైవాంశ సంభూతుడా?

కేరళలో హోరాహోరీగా ఎన్నికల ప్రచారం

సీఎం విజయన్ పై నిప్పులు చెరిగిన రాహుల్ గాంధీ

ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని విమర్శ

కేరళలో బీజేపీ, లెఫ్ట్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆరోపణ

మోదీని విమర్శిస్తే తనపై కేసులు, విజయన్‌పై ఎందుకు లేవని ప్రశ్న

2

## ఒకేసారి 9 మంది పోలీసులకు ఉరిశిక్ష

మధురై కోర్టు సంచలన తీర్పు



2

## స్వదేశీ ప్రజలను ముప్పులోకి నెట్టే ప్రయత్నం

చొరబాటుదారులను బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్

'మహిళా రిజర్వేషన్ చట్టం వల్ల రాష్ట్రాల ప్రాతినిధ్యానికి ఎలాంటి ధోకా ఉండదు'

అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం విమర్శల వర్షం గుప్పించారు. అసోంలో చొరబాటుదారులకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందని, అక్రమ

## అధికారం అంటే గొప్ప బాధ్యత

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామన్న భట్టి

అధికారం అంటే హోదా కాదన్న డిప్యూటీ సీఎం

9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడి

2



## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ..

తన పార్టీకి అండగా ఉండాలని విన్నపం

రిటైర్ట్ ఐపీఎస్ అధికారి డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత

ఆయనతో పాటు పలువురు బంజారా నేతలతో భేటీ

మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన

2



## రాష్ట్రానికి ద్రోహం చేసింది

యాడికిలో 'జలధార' 100 రోజుల యాక్షన్ ప్లాన్ విడుదల

అమరావతే ఏకైక రాజధాని.. పిచ్చి ముదిరి మావిగన్ అంటున్నారన్న సీఎం

పెట్టుబడులను అడ్డుకుంటున్నారని వైసీపీ నేతలపై తీవ్ర విమర్శలు

జలధారతో ప్రతీ ఎకరాకు నీరు ఇస్తామని హామీ

పూర్వోదయతో సీమకు మహర్దశ ఖాయమని ధీమాద

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

'పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే, అందులో 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికితే, ఒక్క దిక్కుమాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసింది" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు

# ఇరాన్‌లో వైమానిక దాడులు

**మొదటి పేజీ రువాయి**

ఇరాన్‌లో వైమానిక దాడుల కారణంగా 13 మంది మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున టెహ్రాన్‌కు నైరుతి దిశలో ఉన్న బహారెస్థాన్‌లోని ఒక నివాస భవనంపై వైమానిక దాడి జరిగినట్లు స్థానిక మీడియా తెలిపింది. అలాగే టెహ్రాన్‌లోని షరీఫ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పైనా దాడులు జరిగినట్లు వెల్లడించింది. క్యాంపస్ సమీపంలోని సహజవాయువు సరఫరా చేసే పైపులైన్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. క్యాంపస్ పక్కనే ఉన్న సహజవాయువు పంపిణీ కేంద్రం కూడా వైమానిక దాడుల్లో దెబ్బతిందని ఇరాన్ మీడియా నివేదించింది. అయితే అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ దాడులపై ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.

# ట్రంప్ 'నరకం' వార్నింగ్

**మొదటి పేజీ రువాయి**

ఇరాన్ కేవలం మాటలతో కాకుండా చరిత్రలో అమెరికాకు తగిలిన అతిపెద్ద 'సైనిక దెబ్బ'ను గుర్తు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ అంశం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతోంది. 'చరిత్ర పునరావృతమవుతుంది' అంటూ 1980లో అమెరికా ఎదుర్కొన్న ఘోర పరాజయాన్ని ఇరాన్ గుర్తు చేసింది. ఆ పరాజయమే 'ఆపరేషన్ ఈగిల్ క్లా'.

**నాడు ఏంజరిగిందంటే..**

1979లో ఇరాన్ విప్లవం తర్వాత టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై దాడి చేసిన విద్యార్థులు.. మొత్తం 52 మంది అమెరికన్లను బందీలుగా పట్టుకున్నారు. వారిని విడిపించేందుకు అప్పటి అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ 1980 ఏప్రిల్ 24న 'ఆపరేషన్ ఈగిల్ క్లా' పేరుతో అత్యంత రహస్యంగా సైనిక చర్య చేపట్టారు. అత్యంత నిపుణులైన కమాండోలు, ఆధునిక హెలికాప్టర్లతో ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. అయితే, ప్రకృతి వైపరీత్యాలు, సాంకేతిక సమస్యల వల్ల ఇది పెను విషాదంగా మారింది.

**ముంచెత్తిన ఇసుక తుపాను..**

ఇరాన్ ఎడారిలో ఊహించని రీతిలో చెలరేగిన భారీ ఇసుక తుపాను (హబూబ్) కారణంగా హెలికాప్టర్ల విజిబిలిటీ దెబ్బతింది. మరోవైపు, మూడు హెలికాప్టర్లు సాంకేతిక లోపాలతో మొరాయించాయి. దీంతో మిషన్‌ను రద్దు చేసుకుని వెనుదిరుగుతున్న సమయంలో ఓ హెలికాప్టర్, ఇంధనం నింపుతున్న రవాణా విమానాన్ని ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో భారీ పేలుడు సంభవించి 8 మంది అమెరికా సైనికులు అక్కడికక్కడే మరణించారు. ప్రాణభయంతో మిగిలిన అమెరికా దళాలు తమ సహచరుల మృతదేహాలను, విమానాలను, కీలకమైన రహస్య పత్రాలను సైతం అక్కడే వదిలేసి పరారయ్యాయి.

**అగ్రరాజ్యం పరువు తీసిన ఆపరేషన్..**

ఈ వైఫల్యం అగ్రరాజ్యం సైనిక సామర్థ్యంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సందేహాలను రేకెత్తించింది. జిమ్మీ కార్టర్ రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసి, ఎన్నికల్లో ఆయన ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటిగా నిలిచింది. ఇరాన్ మాత్రం దీనిని దైవకృపగా భావిస్తూ, అమెరికా బలహీనతకు నిదర్శనంగా ఇప్పటికీ ప్రస్తావిస్తుంటుంది. తాజాగా ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో అదే 'తబాస్ ఎడారి' వైఫల్యాన్ని గుర్తుచేస్తూ, మరోసారి అలాంటి తప్పు చేయవద్దని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించింది. ట్రంప్ వ్యాఖ్యలను 'పిచ్చివాడి మాటలు'గా కొట్టిపారేసింది.

# అధికారం అంటే గొప్ప బాధ్యత

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు.ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

## ఏమైనా దైవాంశ
# సంభూతుడా?

**మొదటి పేజీ రువాయి**

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విజయన్ ఏమీ దైవాంశ సంభూతుడు కాదని, ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని అన్నారు. త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన రాహుల్.. కేరళలో బీజేపీ, వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించినందుకు తనపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నాయని, కానీ సీఎం విజయన్‌ను గానీ, ఆయన కుటుంబాన్ని గానీ ఎందుకు ప్రశ్నించడం లేదని రాహుల్ నిలదీశారు. ఈ పరిణామం బీజేపీ, లెఫ్ట్ నేతల మధ్య ఉన్న రాజకీయ ఒప్పందాన్ని బలపరుస్తోందని పేర్కొన్నారు. కేరళ పర్యటనల్లో ప్రధాని మోదీ మతపరమైన అంశాలు మాట్లాడతారని, కానీ శబరిమల స్మగ్లింగ్ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. వామపక్షాలకు సహాయం చేసేందుకే మోదీ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా కేవలం విజయన్ ఫొటోలతో ఉన్న పోస్టర్లను ప్రస్తావిస్తూ, పాలన అంతా ఒక్కరే చేస్తున్నారనే అభిప్రాయాన్ని కల్పించడం రాజకీయ అహంకారమని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ తరహా ఏకవ్యక్తి నాయకత్వం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మల పాలనలో కనిపిస్తుందని అన్నారు.కేరళలో పాలన సాగించేందుకు విజయన్ ఒక్కరే సమర్థుడని ప్రచారం చేసుకోవడం ప్రజలను అవమానించడమేనని రాహుల్ అన్నారు. వినయం, ప్రజల సానుభూతి ఉన్న ఎందరో నాయకులు రాష్ట్రంలో ఉన్నారని, ప్రజాస్వామ్య నాయకత్వానికి అణకువ అవసరమని హితవు పలికారు. కేరళలో అసలైన పోరాటం యూడీఎఫ్‌కు, బీజేపీ-ఎల్‌డీఎఫ్ కూటమికి మధ్యేనని ఆయన స్పష్టం చేశారు.

# త్వరలోనే నెరవేరుస్తాం

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రాజకీయ దుమారం కొనసాగుతున్నవేళ... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఒక యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని, మిగిలినవన్నీ ఈ ఐదేళ్ల పదవీ కాలంలోనే నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తులం బంగారం హామీని కూడా త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీ కావాలనే '420 హామీలు' అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని, వారి జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని మంత్రి ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఉంటూ ఆచరణాత్మక పథకాలను రూపొందిస్తోందని, కొద్దిగా ఆలస్యమైనా ప్రతి మాటనూ నిలబెట్టుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. సీఎం ఒక కెప్టెన్‌లా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని, కేబినెట్ అంతా ఐక్యంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు

# సీఎం కన్నుపడింది

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు

## స్వదేశీ ప్రజలను
# ముప్పులోకి నెట్టే ప్రయత్నం

**మొదటి పేజీ రువాయి**

భూఆక్రమణలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకుంటోందని ఆరోపించారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణించే చట్టాలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, దీని ద్వారా స్వదేశీ ప్రజలు ప్రమాదంలో పడుతుందని మోదీ పేర్కొన్నారు.'శ్రీమంత శంకరదేవ, మాధవదేవ, దామోదరదేవ, హరిదేవ్ మొదలైన వైష్ణవ సాధువుల పవిత్ర మఠాలకు చెందిన వేల బిగాల భూమి బార్పేటలో ఉంది. ఆ భూమిని చొరబాటుదారులు ఆక్రమించుకునేందుకు కాంగ్రెస్ అనుమతించింది. దీనితో చాలా భూభాగం అక్రమ ఆక్రమణలకు గురైంది' అని మోదీ ఆరోపించారు.అసోం సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని నొక్కి చెబుతూ, బోడో సామాజిక వర్గానికి చెందిన 'హుదుమ్ పూజ', కోచ్-రాజ్‌బోంగ్షి వర్గానికి చెందిన 'బాతౌ' అనేవి అసోం సంస్కృతి, ప్రకృతి, విశ్వాసాల మధ్య ఉన్న సామరస్యానికి ఉదాహరణలుగా ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్ర ప్రయోజనాల కంటే, రాజకీయ అధికారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, అందువల్ల అసోం సంప్రదాయాలకు గొప్ప నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండడంపై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. దీనిపై కూడా మోదీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వల్ల ఏ రాష్ట్ర ప్రాతినిధ్యానికీ భంగం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీల నేతలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో అమలులో ఉన్న జనాభా నియంత్రణ చర్యల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.దేశంలోని నియోజకవర్గాల పునర్విభజన కోసం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా నిర్ణయించారు. దీనికి అనుగుణంగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. ఈ చట్టాన్ని ఆమోదించడానికి 2/3వ వంతు మెజారిటీ అవసరం. అందుకే ప్రతిపక్ష పార్టీల మద్దతు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్ 16 నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే దీనిపై చర్చించనున్నారు.

## బంజారా నేతలతో
# కల్వకుంట్ల కవిత భేటీ..

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపుతూ, ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టే పనిలో భాగంగా, ఈరోజు ఆమె హైదరాబాద్‌లో బంజారా సామాజిక వర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు.రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత... ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తన కొత్త రాజకీయ ప్రయాణానికి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆమె వారిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయమని ఆమె పేర్కొన్నారు.తమ పార్టీలో బంజారాలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు కోరుతున్నామని కవిత అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకునే బంజారా యువతను, నేతలను తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కవిత పిలుపునిచ్చారు

# విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన

**మొదటి పేజీ రువాయి**

అభివృద్ధి కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు.వారు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు కాదు : ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు, నిరంకుశత్వంపై పోరాడినటువంటి వీరులు, కుమురంభీం లాంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్వాకు ఆధునిక విద్య, వైద్యం లాంటి సదుపాయాలు ఇంకా దక్కలేదని వివరించారు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాడారని సీఎం తెలిపారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం తమది కాదని వివరించారు. గతంలో సీఎం వస్తుంటే ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినప్పటికీ, అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే తప్ప శత్రువులు కాదని తెలిపారు.

**మండలాలు, జిల్లాల హద్దులు మార్చేది అప్పుడే**

2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే ప్రజల ఆకాంక్షల మేరకు హద్దులు మారుస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లను పేదల ఖాతాల్లో జమచేశామన్న ఆయన సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా? అని ప్రశ్నించారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదని అన్నారు. యువత మత్తుబాట వదిలి మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నట్లుగా తెలిపారు. ఆదాయం పెంచాలి, పేదలకు పంచాలి అనే ఆశయంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బాసర ఆలయం అభివృద్ధికి రూ.220 కోట్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప సరస్వతి ఆలయంగా బాసరను అభివృద్ధి చేస్తామన్నారు. గూడెం సత్యనారాయణ ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు.

# రాష్ట్రానికి ద్రోహం చేసింది

**మొదటి పేజీ రువాయి**

ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజధాని ఏదంటే 'అమరావతి' అని గర్వంగా చెప్పుకునే రోజు వచ్చిందని, గత పాలకులు ఆడిన మూడు ముక్కలాట ముగిసిందని అన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో సోమవారం జరిగిన 'జలధార.. నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమరావతి పేరు పలకడానికి కూడా ఇష్టం లేని కొందరు పిచ్చి ముదిరి 'మావిగన్' అంటూ కొత్త పేరుతో పిలుస్తున్నారని, వారి ఫ్రస్టేషన్ చూస్తుంటే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వ వైఖరిని దుయ్యబడుతూ, రాష్ట్రంపై పగ పట్టినట్లుగా వ్యవహరించారని చంద్రబాబు ఆరోపించారు. "బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే చూసి సహించలేక అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకుల కంటే ఘోరంగా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు" అని మండిపడ్డారు. రాష్ట్రానికి రాజధాని అమరావతేనని పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై సీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, సభకు హాజరైన ప్రజలు 'జై అమరావతి' నినాదాలతో తమ మద్దతు తెలిపారని గుర్తుచేశారు.గత పాలకులు రాష్ట్రంపై విద్వేషం చూపిస్తున్నారని, పెట్టుబడులు వస్తుంటే వారిని బెదిరించి తరిమేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. దేవాలయాలపై దాడులు చేసి, తిరుమల ప్రసాదం నాణ్యతను కల్తీ నెయ్యితో దెబ్బతీశారు. ఇలాంటి వారికి సహకరిస్తే ప్రజలందరికీ నష్టం జరుగుతుంది," అని హెచ్చరించారు. గత ప్రభుత్వం పెంచిన రూ.4,400 కోట్ల విద్యుత్ భారాన్ని కూడా కూటమి ప్రభుత్వమే భరిస్తోందని, తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత తమదేనని స్పష్టం చేశారు.అంతకుముందు, 'జలధార' కార్యక్రమం కింద 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను, 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. నీరే సంపద అని, దాన్ని పొదుపుగా వాడితేనే సంపద సృష్టించగలమని అన్నారు. "పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని జలాశయాల్లో నిల్వ చేయాలి. నీరు-చెట్టు, పంట కుంటలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి కార్యక్రమాలతో గతంలోనే నీటి సంరక్షణకు బాటలు వేశాం. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించి రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చాం. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం," అని వివరించారు

## ఒకేసారి 9 మంది
# పోలీసులకు ఉరిశిక్ష

**మొదటి పేజీ రువాయి**

దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన తమిళనాడులోని సాతంకుళం కస్టడీ మరణాల కేసులో మధురై కోర్టు చారిత్రక తీర్పు వెలువరించింది. తండ్రీకొడుకులైన జయరాజ్, బెన్నిక్స్‌ల మృతికి కారణమైన తొమ్మిది మంది పోలీసులను దోషులుగా తేల్చి, వారికి మరణ శిక్ష విధించింది. సోమవారం మదురై మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి జి. ముత్తుకుమారన్ ఈ తీర్పును ప్రకటించారు. ఈ కేసును "అత్యంత అరుదైన కేసు" (రేర్ ఆఫ్ ది రేరెస్ట్)గా అభివర్ణించిన న్యాయమూర్తి, రక్షించాల్సిన పోలీసులే భక్షకులుగా మారారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఈ కేసులో దోషులుగా తేలిన వారిలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీధర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు పి. రఘు గణేశ్, కె. బాలకృష్ణన్, హెడ్ కానిస్టేబుల్స్ ఎస్. మురుగన్, ఏ. సామిదురై, కానిస్టేబుల్స్ ఎం. ముత్తురాజ్, ఎస్. చెల్లదురై, థామస్ ఫ్రాన్సిస్, ఎస్. వెయిలుముత్తు ఉన్నారు. విచారణ సమయంలో పదో నిందితుడైన రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పాల్‌దురై కోవిడ్‌తో మరణించాడు.కేసు నేపథ్యం: 2020 జూన్ 19న, కోవిడ్-19 లాక్‌డౌన్ నిబంధనలు ఉల్లంఘించి రాత్రి 9 గంటల తర్వాత దుకాణం తెరిచి ఉంచారనే ఆరోపణలతో సాతంకుళం పోలీసులు వ్యాపారులైన పి. జయరాజ్, ఆయన కుమారుడు బెన్నిక్స్‌ను అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్‌లో వారిని అత్యంత అమానుషంగా, క్రూరంగా హింసించినట్టు ఆరోపణలు ఉన్నాయి. తీవ్ర గాయాలపాలైన వారిపై తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ హింస కారణంగా బెన్నిక్స్ జూన్ 22న, జయరాజ్ జూన్ 23న చికిత్స పొందుతూ మరణించారు. ఎలాంటి నేరచరిత్ర లేని వారి మరణం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.మొదట మదురై హైకోర్టు సుమోటోగా కేసును స్వీకరించగా, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. సీబీఐ విచారణలో పోలీసుల దారుణాలు బయటపడ్డాయి. పోస్ట్‌మార్టం నివేదికలు కూడా వారిద్దరి మరణానికి తీవ్రమైన గాయాలే కారణమని స్పష్టం చేశాయి. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, మార్చి 23న తొమ్మిది మందిని దోషులుగా నిర్ధారించి, సోమవారం వారికి శిక్ష ఖరారు చేసింది. దోషులందరికీ మరణ శిక్షతో పాటు, బాధిత కుటుంబానికి రూ.1.40 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది.

# కెసిఆర్ - కేటీఆర్ వల్లే క్రియాశీలమైన రాజకీయాల్లో ఉన్నాను

## - ప్రశాంత్ మామిడాల, జాతీయ కన్వీనర్ - ఎన్నారై బీఆర్ఎస్ యూకే యువజన విభాగం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** లండన్ ఇటీవల ప్రకటించిన ఎన్నారై బీఆర్ఎస్ యూకే యువజన విభాగంలో జాతీయ కన్వీనర్ గా అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, మాజీ మంత్రి హరీష్ రావు కి, స్థానిక ఎన్నారై బీఆర్ఎస్ యూకే వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం మరియు ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. మా తండ్రి మామిడాల అంజయ్య కొలనుపాక గ్రామం, ఆలేరు మండలం యాదాద్రి భువనగిరి జిల్లా 2001 నుండి తెరాసలో చేరి కెసిఆర్ వెంట నడిచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, నా చిన్ననాటి నుండి వారి పోరాటాలని చూస్తూ పెరిగానని, నాలో కూడా ఉద్యమ స్ఫూర్తి నింపాయని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంటే ఎంతో అభిమానమని వారి నాయకత్వమంటే ఇష్టమని అందుకే క్రియాశీల రాజకీయాల్లో ఉన్నాని, ఎప్పటికప్పుడు నన్ను అన్ని రకాలుగా ప్రోత్సహించడమే కాకుండా అన్ని సందర్భాల్లో అండగా ఉన్నారని, యూకే వచ్చిన ప్రతీ సారి ఎంతో సమయాన్ని కేటాయించి మా లాంటి వారి పరిస్థితులు అడిగి తెలుసుకొని సహాయపడేవారిని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తిరోగమనం చెందిందని, అభివృద్ధి లేదని ముఖ్యంగా విద్యార్థులకి విదేశీ స్కాలర్షిప్లు లేవని స్థానికంగా తెలంగాణాలో కూడా విద్యార్థులకు ఎన్నో సమస్యలున్నాయని, రానున్న రోజుల్లో తెలంగాణ మేలు కోరుకొనే యూకే ఎన్నారైలనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులని - యువ మిత్రులని సమీకరించి అటు సోషల్ మీడియాలో, అవసరమైతే పెద్ద ఎత్తున ప్రత్యక్ష నిరసన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ అరాచక పాలనను ఎండగడతామని, కెసిఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించకుండా మా సమయాన్ని పార్టీ సేవలకు పూర్తిగా వినియోగించి, మా వంతు బాధ్యత నిర్వహిస్తామని ప్రశాంత్ మామిడాల తెలిపారు. ఈ సందర్భం తాను యూకే లో స్థిరపడడానికి సహాయం చేసిన క్రాంతి పుప్పాల పిడిఎస్ఎల్, యూకే అధినేత అరవింద్ రెడ్డి, యూకే వ్యాపారవేత్త భాస్కర్ పుప్పాల, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, అలాగే రాజకీయంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా అన్ని విధాలా సహాయం చేస్తున్న ఎన్నారై బీఆర్ఎస్ యూకే సీనియర్ నాయకులు అశోక్ గౌడ్ దూసరి, రత్నాకర్ కడుదుల, సిక్కా చంద్ర శేఖర్ గౌడ్ మరియు రవి ప్రదీప్ పులుసు మరియు ఎంతో మంది సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.

# దేశ రక్షణ కోసం ఎంతటికైనా తెగించడానికి సిద్ధంగా ఉన్న పార్టీ బీజేపీ

### ప్రపంచంలోనే పెద్దది భారతీయ జనతా పార్టీ
### పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, సిద్దిపేట జిల్లా :** వర్గల్ మండల కేంద్రంలో భారత జనతా పార్టీ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద పార్టీగా పేర్కొందిన భారతీయ జనతా పార్టీ కావడం మన అదృష్టంగా చెబుతూ అట్టి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగిందని ఇప్పటివరకు రెండు పరిపాలనలు బిజెపి కేంద్రంలో పాలించడం జరిగినది. వచ్చేటువంటి పాలన కూడా బిజెపి పార్టీకే దక్కుతుందని ప్రతి గ్రామ గ్రామాన మండల స్థాయి జిల్లా స్థాయి ఎమ్మెల్యే ఎంపీ తో పాటు గ్రామ వార్డు సభ్యులు కూడా వచ్చేటువంటి ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ చేసేటువంటి సేవలు హిందుత్వంలో ఉన్నటువంటి అందరికీ మేలు జరిగే ఎటువంటి విషయంలో ముందులో ఉండడం విశేషమని కావున హిందూ సోదరులందరూ ఏకమై హిందుత్వాన్ని పరిరక్షించుకుంటూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి బిజెపితోనే సాధ్యమవుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాజీ మండల అధ్యక్షులు టేకులపల్లి బాల్రెడ్డి గ్రామ అధ్యక్షుడు బబ్బురి వెంకటేష్ గౌడ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జాగృతి మొయినాబాద్ మండల అధ్యక్షుడిగా సంగరి నగేష్ నియామకం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, స్టేట్ బ్యూరో :** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, గౌరవనీయులు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ గారి ఆశీస్సులతో.. తెలంగాణ జాగృతి సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా మోహినాబాద్ మండలంలో మరో ముందడుగు పడింది. ఈ మేరకు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు శివశంకర్ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని, మొయినాబాద్ మండల అధ్యక్షుడిగా సంగరి నగేష్ ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.."తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో తెలంగాణ జాగృతి ఎప్పుడూ ముందుంటుంది. కవితమ్మ నాయకత్వంలో సంస్థను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరువ చేయడమే మా లక్ష్యం. మొయినాబాద్ మండలంలో సంస్థ బలోపేతానికి సంగరి నగేష్ చురుగ్గా పనిచేస్తారని, యువతను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతారని ఆశిస్తున్నాం. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నూతన పార్టీని ఏర్పాటు చేస్తున్న తెలంగాణ జాగృతి ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నూతన కార్యవర్గంపై ఉంది.'' ?అనంతరం నూతనంగా నియమితులైన సంగరి నగేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కవితమ్మ కి, జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి కి మరియు శివశంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొయినాబాద్ మండలంలో నూతనంగా రాజకీయంగా ఏర్పాటు కాబోతున్న తెలంగాణ జాగృతి జెండాను రెపరెపలాడిస్తానని, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల స్థాయి ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిలో రాణించిన డోర్నకల్ విద్యార్థులు- జాతీయ రగ్బీ పోటీలకు ఎంపిక

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని బిషప్ గ్రౌండ్స్‌లో జనవరి 21 నుండి 23 వరకు నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు విజయవంతంగా ముగిశాయి. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన పలు పాఠశాలల జట్లు ఈ పోటీలలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని చాటాయి. పోటీలు ఉత్కంఠభరితంగా సాగి క్రీడాకారుల ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. ఈ పోటీల అనంతరం నిర్వహించిన సెలక్షన్ ప్రక్రియలో జడ్పిహెచ్ఎస్ డోర్నకల్ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు మహేశ్వరి, నిఖిల్ జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఈ విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మెరిసి, జాతీయ వేదికపై అడుగుపెట్టడం పాఠశాలకే కాకుండా ప్రాంతానికి గర్వకారణమైంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు ఫిజికల్ డైరెక్టర్ కె. రవికుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 8, 9, 10 తేదీలలో ఒడిశా రాష్ట్రంలోని ప్రసిద్ధ కళింగ స్టేడియంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి రగ్బీ పోటీలలో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు, మాట్లాడుతూ, క్రీడల్లో ముందుకు రావాలంటే క్రమశిక్షణ, పట్టుదల, కఠిన సాధన అవసరమని అన్నారు. మహేశ్వరి, నిఖిల్ భవిష్యత్తులో జాతీయ స్థాయిని దాటి అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల తరఫున వారికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఈ ఘన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పిరెడ్డి, శంకర్, మంజులత, శ్రీనివాస్, రామ్ నాయక్, శశికుమారి, వెంకటేశ్వర్లు, రమేష్, అమీనాబీ, వసంతరాణి, శంకరయ్య, దమయంతి, బిచ్చు, సాయి బలి, సమిత, కమల, అనిత, సీతారాములు, శ్యామల, మాలతి, వరలక్ష్మి, విద్యాసాగర్, ప్రశాంతి తదితరులు విద్యార్థులను అభినందిస్తూ వారి విజయానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచిందని పేర్కొన్నారు.



# జిల్లా కలెక్టర్ ను సత్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** సోమవారం రోజు ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్నీ అందించడం జరిగింది తదుపరి జిల్లా అదనపు కలెక్టర్ వెంక రెడ్డి కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు

# ఆలయ నిర్మాణానికి రూ 50 వేల విరాళం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, సిద్దిపేట జిల్లా :** వర్గల్ మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా కాంగ్రెస్ నేత యాదగిరి యాదవ్, సర్పంచ్ విజయలక్ష్మి దంపతులు శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణానికి తమ వంతుగా రూ 50 వేల విరాళం అందజేశారు. ఈ మేరకు గురుస్వామి కుక్కల అంజగౌడ్ కు అందజేయగా, అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సేవలో భాగంగా తమ వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని వివరించారు.

# ఆలేరు పట్టణంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు వడ్డెమాన్ నరేందర్, జనరల్ సెక్రెటరీ సృజన్ గౌడ్, ఏలగల వెంకటేష్, కౌన్సిలర్లు పాషికంటి సంపత్, బొట్ల సంపత్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ పూల హనుమంత్, జిల్లా నాయకులు బడుగు జాంగిర్, తునికి దశరథ, కళ్లెం రాజు, అయిలి సందీప్, బెల్దే కాశి, కటకం సత్యనారాయణ, చిలుకూరి శాంతిరెడ్డి, పసుమూరు వీరేశం, మైదం భాస్కర్, పాషికంటి సోమయ్య, అంగడి ఉపేంద్ర, రచ్చ రాము, కటకం వెంకటేష్ మరియు బూత్ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులు నింపాలి

## రాజపేట బిజెపి మండల అధ్యక్షులు మేకల రమేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ 15వ ప్యాకేజీ కాలువ ద్వార రాజపేట మండలంలోని అన్ని గోలుసు కట్టు చెరువులను నింపి సాగు జలాలు అందించాలని సోమవారం డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, కిసాన్ మోర్చా మెండు భగవాన్ రెడ్డి, సాధనబోయిన శెంకర్, కుమ్మరి లక్ష్మణ్, చిగుళ్ళ బీరయ్య, జన్నా సిద్దులు, దిడ్డి సత్యనారాయణ, నాగపురి ప్రవీణ్, బండి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలంలోకి మురికి నీరు చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండల కేంద్రం లోని గ్రామపంచాయతీకి సంబంధించిన మురికి కాలువ నీరు తమ వ్యవసాయ పొలంలోకి వస్తుందని చర్యలు తీసుకుని న్యాయం చేయాలని రైతు సందేల బాలరాజు సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. 139, 142 సర్వే నెంబర్లలోని 1- 20 ఎకరాలు భూమి వ్యవసాయ క్షేత్రంలోకి గ్రామపంచాయతీ మురికి కాలువ పంపించినట్లు దీంతో భూసారం తగ్గి తీవ్రంగా నష్టం కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా కలెక్టర్, డిపిఓ లకు కూడా ఫిర్యాదు చేసినట్లు బాలరాజు పేర్కొన్నారు. న్యాయం చేయాలని కోరారు.

# రాజపేటలో ఘనంగా భారతీయ జనతా పార్టి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : భారతీయ జనతా పార్టి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ వేడుకలు సోమవారం రోజు రాజపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. పార్టి పతాకం ఆవిష్కరణ చేసి అనంతరం స్వీట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ పార్టి ఆవిర్భవించి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గతంలో పార్టి కోసం పనిచేసిన సీనియర్ నాయకులను గుర్తు చేసుకొని వారి త్యాగాలకు విలువనిచ్చేలా తెలంగాణలో కూడా అధికారంలో రావడానికి ప్రతి కార్యకర్త మరింత సమయం ఇచ్చి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ కోయ మధు, తాజా మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు, పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, గాండ్ల నర్సింగరావు, చిగుళ్ల బీరయ్య, దాచేపల్లి శ్రీనివాస్, సోమసాని చెంద్ర మోహన్, జన్నా సిద్దులు, మెండు భగవాన్ రెడ్డి, బూర్గు శేఖర్ రెడ్డి, పంది రాజు, నాగపూరి పుల్లయ్య, సంగెమ్ వేణు, సకినాల చిరంజీవులు, దేశపాండే ప్రసాద్, ఐరేణి శ్రీధర్, బండి సిద్దులు, పిసిక వెంకటేష్, గిడ్డి సత్యనారాయణ, బల్ల కృష్ణ, కాకల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ నాయకులను కలిసిన చింతల మానేపల్లి, బెజ్జూరు మండల ప్రజలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ అసెంబ్లీ పరిధిలోని చింతల మానేపల్లి మండలం గూడెం గ్రామ ప్రజలు, బెజ్జూరు మండలం లంబిని నగర్ గ్రామ ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులను కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా బీఎస్పీ చీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం ను కలిసి గూడెం గ్రామంలో ఉన్న బుద్ధ విహార్‌కు చెందిన 10 గుంటల స్థలాన్ని స్థానిక నాయకులు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన నిషాని రామచంద్రం అదనపు కలెక్టర్‌తో మాట్లాడగా, సంబంధిత తహసీల్దార్‌ను అప్రమత్తం చేసి ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అలాగే, లంబిని నగర్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ నివాసం ఉంటున్నప్పటికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వకుండా అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు వినిపించారు. దీనిపై స్పందించిన నిషాని రామచంద్రం క్షేత్రస్థాయి విచారణ జరిపి అర్హులైన వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ సాలం బిన్ హాసన్, జిల్లా అధ్యక్షులు దుర్గం తుకారాం, ఉపాధ్యక్షులు ముదస్సిర్ హుస్సేన్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ నితికా పంత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.

# కాగజ్ నగర్ గోల్ మార్కెట్ లో పీడీఎస్ బియ్యం పట్టివేత



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని గాంధీ చౌక్ గోల్ మార్కెట్ లోని ఓ కిరాణా షాపులో పిడిఎస్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తేదీ 06.04.2026 రోజున సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో స్థానిక ఎన్ఫోర్స్మెంట్ డీటీ లు శ్రీనివాస్, రాజ్ కుమార్ లు గాంధీ చౌక్ గోల్ మార్కెట్ లోని జాకీర్ కిరాణం లో (3.18) క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం కార్డు దారుల నుండి అక్రమంగా కొనుగోలు చేస్తుండగా పట్టుకోవడం జరిగింది. మహమ్మద్ సర్ఫరాజ్ అనే వ్యక్తి పై 6-ఎ కేసు నమోదు చేసి తదుపరి చర్యలకై పై అధికారులకు నివేదిక సమర్పించినట్లు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలియజేశారు. పిడిఎస్ బియ్యం అక్రమంగా దుర్వినియోగం చేస్తే కఠినమైన చర్యలు తప్పవని అధికారులు వెల్లడించారు.

# భక్తి, శ్రద్ధలతో నల్ల పోచమ్మ అమ్మవారి బోనాలు



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేటలో గురుకుల హాస్టల్ పక్కన కొత్త కాలనీలో నల్ల పోచమ్మ అమ్మవారి బోనాలు సమర్పించి జాతర నిర్వహించారు. కాలనీవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్నారు గుడి కట్టడానికి పబ్బోజు రాధమ్మ, ఉట్కూరి మాధవి లు ఎంతో కృషితో గత సంవత్సరంలో అమ్మవారిని ప్రతిష్టించారు ఈసారి రెండవ సంవత్సరం కూడా అంతే భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పబ్బోజు శోభారాణి, సిస్టర్స్ పాల్గొన్నారు ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ సొంత గ్రామంలో అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎప్పుడు ఇలాగే జరుపుకోవాలని, గ్రామ ప్రజలందరూ బాగుండాలని, కలిసికట్టుగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# చల్లూరు గణపురం యువజన సంఘం సమావేశం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండలం చల్లూరు గ్రామంలో గణపురం యువజన సంఘం సమావేశం అధ్యక్షులు, మూడవ వార్డు సభ్యులు ఘనపురం శ్రీకాంత్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొనగా గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఏకాగ్రివంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గణపురం నరేందర్, సిద్దేశ్వర్, మధు, చక్రపాణి, చంద్రమౌళి, భావానందం, శ్రీను, ప్రశాంత్, అనిల్, నితిన్, అరవింద్ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి** : సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతినెలా నిర్దిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా గోదాములోని భద్రతా ప్రమాణాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. తనిఖీలో భాగంగా సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించిన కలెక్టర్, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు. అన్ని కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని, ఎటువంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు.గోదాం పరిసర ప్రాంతాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఎవరినీ గోదాములోకి అనుమతించకూడదని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.అనంతరం గోదాం తనిఖీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి మహిళ హత్య కేసు

## కఠిన చర్యలు, కుటుంబానికి అండగా ఉంటాం - డీఎస్పీ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన మహిళ హత్య కేసులో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిఉద్దీన్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ప్రేమ పేరుతో మోసం చేసి హత్య చేసిన నిందితుడికి చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కుటుంబానికి ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోలీసులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.37 వేల ఆర్థిక సహాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ కుటుంబానికి పూలే సేవ సమితి ఆధ్వర్యంలో రూ.37 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గత రెండు నెలలుగా కిడ్నీ సమస్యలు, పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను సమితి సభ్యులు పరామర్శించారు. వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉండటంతో అధ్యక్షుడు మోర్లే తిరుపతి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా సమితి సభ్యుల సహాయాన్ని గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై ప్రజల్లో చైతన్యం అవసరం : కలెక్టర్ ప్రావీణ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, సంగారెడ్డి ప్రతినిధి:**
ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఆహార భద్రత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ప్రజలు ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు, ఎక్స్పైరీ తేదీలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో సోమవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా ఆహార పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, లైసెన్స్ మేళా, ఫుడ్ స్టాళ్లు నిర్వహించి, ఆహారంలో కల్తీలపై లైవ్ డెమోన్స్ట్రేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా "పండ్లను కృత్రిమంగా పక్వం చేయుటకు సరైన మార్గం" అనే పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి వారికి సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆహార వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, ప్రజలు కల్తీ ఆహారం బారినపడకుండా కొనుగోలు ముందు నాణ్యత, గడువు తేదీలను పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా కల్తీ ఆహారం గుర్తించినట్లయితే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 11 వరకు "ఆరోగ్య వారోత్సవం" నిర్వహిస్తున్నదని, ప్రజలు ఇందులో పాల్గొని అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఫిర్యాదుల కోసం 9908978790, 9985600602 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డీవో రాజేందర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు అమృత, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అంకిత్



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన ఉమామహేశ్వరి 54 శాతం వికలాంగతతో పెన్షన్ పొందుతూ ఉండగా, గత కొన్ని నెలలుగా పెన్షన్ నిలిచిపోయినట్లు తెలిపారు. వికలాంగుల సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పునరుద్ధరణ కాలేదని పేర్కొన్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని తెలియజేస్తూ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం డీఆర్‌డీఓకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బానోతు తోలచంద్ తనకు కంపార్ట్‌మెంట్ నెం. 17లో 5.19 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా బుక్ ఇప్పటివరకు అందలేదని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. సుజాతనగర్‌కు చెందిన నునావత్ కుమార్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని నాలుగు నెలలు గడిచినా మంజూరు కాలేదని, కుటుంబ పోషణ కష్టంగా మారిందని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పది గ్రామాల ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ వైద్యశాల లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా రాత్రివేళ వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ,గ్రామంలో వైద్యశాల ఏర్పాటు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన రాణి పీజీ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని, ఔట్‌సోర్సింగ్‌లో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలలో మెనూ ప్రకారం ఆహారం అందించడం జరగడం లేదని గుర్తించినట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, పాఠశాలలు వసతి గృహాల పర్యవేక్షణ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేపట్టాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వారంలోపల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉన్న లోపాలను గుర్తించి సరిచేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారులు హాజరు కాకపోవడంపై గల కారణాలు ఆరా తీసి, ఇకపై తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని స్పందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో సమావేశం

## ముఖ్య అతిధిగా హాజరై ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్ ఏప్రిల్ 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** మర్కెట్ చైర్మెన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాలకవర్గం సుధీర్ఘ చర్చ మార్కెట్ పరిధిలోని ఆదాయ, వ్యయాలపై డైరెక్టర్లకు చైర్మెన్ వివరణ ఇచ్చారు. మార్కెట్ పరిధిలో చెపట్టవలసిన నూతన పనులకు పాలకవర్గం తీర్మాణం ల బయ్యారం మండలాలలో నూతన చెక్ పోస్ట్ ల ఏర్పాటుకు ఎకగ్రీవ అమోదం ఇల్లందు మార్కెట్ లో ప్రహరి నిర్మాణం, హమీలల సంఖ్య పెంపు, మార్కెట్ ఉదోగ్యుల సంఖ్య పెంపు పై తీర్మాణం. సింగరేణి అప్పాయిగూడెం గౌడౌన్ రహదారి విషయం పై వైరా శాసన సభ్యులు తో కలిసి సమస్య పరిష్కరించాలని తీర్మాణం.ఇల్లందు మార్కెట్ పరిధిలోని రైతులందరు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మకాలు జరిపే విధంగా అవగాహన కల్పించాలని డైరెక్టర్లకు ఎమ్మెల్యే సూచన ఇల్లందు మార్కెట్ కమిటి కార్యాలయంలో చైర్మెన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గోని, మార్కెట్ పరిధిలో గల ప్రాంతాలలో నూతనంగా చెపట్టవలసిన పనులు, పలు సమస్యల పరిష్కారంపై చర్చించి, పాలకవర్గం సభ్యులు ప్రవేశపెట్టిన పలు తిర్మాణాలపై సూచనలు తెలియ చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు మున్సిపాలిటి చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్. ఈ సమావేశంలో మార్కెట్ స్పెషల్ ఆఫిసర్ నరేందర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బిజ్జ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జారా సమ్మక్క, గుగులోత్ గబ్రు నాయక్, మాళోత్ బావుసింగ్, బొల్లి రాజు, కుంజా వసంతరావు, జిగట వెంకన్న, బానోత్ జింకు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వరంగల్ బహుజన మహాసభకు పిలుపు

## అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, మహబూబాబాద్ ప్రతినిధి :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 14న వరంగల్‌లోని కాకతీయ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని "బహుజన ఓరుగల్లు పోరు ఘర్జన" సభ నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం సాధారణ జయంతి వేడుకగా కాకుండా, బహుజనుల హక్కులు, సమానత్వం కోసం ఒక పెద్ద ఉద్యమానికి నాంది కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.డోర్నకల్ మండల కేంద్రంలో సోమవారం సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం, బియస్పి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎల్. విజయ్ కాంత్ మాట్లాడుతూ దేశంలో బహుజన వర్గాలు ఇంకా అభివృద్ధి దిశగా వెనుకబడే పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు అమలు కావడంలో లోపాలు ఉన్నాయని, సామాజిక న్యాయం అందరికీ చేరాల్సిన అవసరం ఉందని చెప్పారు.అంబేద్కర్ ఆలోచనలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రస్తుత పాలనలో అమలవ్వాలని ఆయన సూచించారు. బహుజనుల సంక్షేమంపై ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఛలో వరంగల్" పిలుపుతో నిర్వహిస్తున్న ఈ మహాసభ బహుజనుల ఐక్యతను ప్రతిబింబించే వేదికగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎడ్ల శ్రీను, బందెల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులో కోర్టు చారిత్రాత్మక తీర్పు... 9 మంది పోలీసులకు మరణశిక్ష



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, తమిళనాడు :**
తమిళనాడులో సంచలనం సృష్టించిన సాతాంకుళం తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులో మదురై ప్రత్యేక కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. 2020 లాక్‌డౌన్ సమయంలో మొబైల్ షాపు తెరిచారన్న సాకుతో వ్యాపారి జయరాజ్, ఆయన కుమారుడు బెనిక్స్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీస్ కస్టడీలో అమానుషంగా చిత్రహింసలు పెట్టి చంపిన 9 మంది పోలీసులకు కోర్టు మరణశిక్ష విధించింది. ఈ కేసును "అరుదైన వాటిలో అత్యంత అరుదైనది"గా అభివర్ణించిన న్యాయమూర్తి ముత్తుకుమార్, భవిష్యత్తులో ఇటువంటి అరాచకాలు పునరావృతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు.ప్రధాన నిందితుడు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కు మరణశిక్షతో పాటు ఏడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 84.1 లక్షల భారీ జరిమానా విధించగా, మిగిలిన ఎనిమిది మంది పోలీసులను కూడా ఈ దారుణంలో సమాన బాధ్యులుగా తేల్చుతూ ఉరిశిక్ష ఖరారు చేశారు. పోలీసుల అధికార దుర్వినియోగానికి, కస్టడీ హింసకు వ్యతిరేకంగా వెలువడిన ఈ తీర్పు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బాధితులకు నాలుగేళ్ల తర్వాత సరైన న్యాయం జరిగిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రియుడితో వెళ్ళిపోయిన భార్య.. రిటర్న్ తీసుకొస్తూ గొంతుకోసి చంపిన భర్త





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, జహీరాబాద్:** వివాహేతర సంబంధాలు సంసారాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. వివాహేతర సంబంధాలతో భర్తలను భార్యలు, భార్యలను భర్తలు హతమారుస్తున్న అనేక ఘటనలు ఇప్పుడు సమాజాన్ని ఆలోచించేలా చేస్తున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలో చోటుచేసుకున్న ఘోర ఘటన కలకలం రేపుతోంది. వివాహేతర సంబంధం కారణంగా భార్యను భర్త హత్య చేసిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది.

**ప్రియుడితో వెళ్ళిపోయిన భార్య, భర్త ఫిర్యాదు**

వివరాల ప్రకారం, తన భార్య ప్రియుడితో వెళ్ళిపోగా, తిరిగి తీసుకొస్తూ భార్య ప్రాణం తీసిన ఘటన అందరినీ షాక్ కి గురి చేసింది. మార్చి 30న భార్య ప్రియుడితో కలిసి వెళ్లిపోయిందని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆమె జడ్చర్లలో తన ప్రియుడితో ఉన్నట్లు గుర్తించారు.

**పోలీసుల సాయంతో భార్యను తిరిగి తీసుకొచ్చే క్రమంలో భర్త ఘాతుకం**

అనంతరం పోలీసులు భర్తను వెంట తీసుకుని అక్కడికి ఎ ె ళ్ళి వం వి ా ళ్ న ం అ ద ు వ ు లో కి తీసుకున్నారు. ఆపై ఆమెను భర్తతో కలిసి తిరిగి తీసుకువస్తుండగా, మార్గమధ్యలో సదాశివపేట మండలం నందికంది వద్ద భర్త ఊహించని ఘాతుకానికి పాల్పడ్డాడు. కారులో ప్రయాణిస్తున్న సమయంలో భార్య వివాహేతర సంబంధంపై కోపంతో ఉన్న భర్త ఆవేశానికి లోనై ఆమెపై దాడి చేశాడు.

**భార్య మృతి .. భర్తను అరెస్ట్ చేసిన పోలీసులు**

తీవ్ర ఆగ్రహంతో ఆమె గొంతు కోసి హత్య చేశాడు. ఈ సంఘటన ఒక్కసారిగా అక్కడున్న వారిని షాక్‌కు గురి చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి భర్తను అదుపులోకి తీసుకున్నారు.

**హత్యా కారణాలు, ఘటనకు దారి తీసిన పరిస్థితులపై పోలీసుల దర్యాప్తు**

హత్యకు గల పూర్తి కారణాలు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఊహించని విధంగా జరిగిన ఈ దారుణ ఘటనకు పోలీసులు సైతం ఖంగు తిన్నారు. కుటుంబ కలహాలు, అనుమానాలు ఎంతటి దారుణాలకు దారి తీస్తాయో ఈ సంఘటన మళ్లీ గుర్తు చేసింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్ ఏప్రిల్ 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఔట్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలియజేస్తూ సహాయం కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ వృద్ధుడి పూర్తి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఇప్పటికే ఆలస్యమైనందుకు కారణాలు అడిగి తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఔషధ నిల్వ గదిని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన ఔషధాల వివరాలు మరియు వాస్తవ నిల్వలను సరిపోల్చి పరిశీలించారు. ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న మందులు ఎంతో విలువైనవి అని , వాటిని పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, బహిరంగ మార్కెట్లో విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు, వారి బాధ్యతలు, సేవల సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే ముఖ్య కేంద్రాలని, ఇక్కడ అందించే సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు సమయానుకూలంగా సేవలు అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బలు, నీరసం వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాడిన ఇంజిన్ ఆయిల్ తో.. గ్యాస్ కష్టాలకు చెక్.!




హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, హనుమకొండ : పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. సిలిండర్ బుక్ చేసినా రోజుల తరబ ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. కమర్షియల్ సిలిండర్లు దొరక్క హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర షాపులకూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ కష్టాలకు చెక్ పెట్టేందుకు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తక్కళ్లపాడుకు చెందిన కడారి మల్లేశ్ వినూత్నంగా ఆలోచించాడు. వెల్డింగ్ తో పాటు ట్రాక్టర్ రోటవేటర్ రిపేర్ చేసే మల్లేశ్..వాటి నుంచి తీసిన ఆయిల్ ను స్టవ్ కు వినియోగించాలని ప్లాన్ చేశాడు. చదివింది ఏడో తరగతే అయినా ప్రత్యేకంగా మల్టీ స్టవ్ తయారుచేశాడు. లీటర్ కెపాసిటీ కలిగిన ట్యాంక్, బ్యాటరీ, బ్లోయర్, బర్నర్, హీటింగ్ ఎలిమెంట్ ను స్టవ్ కు అమర్చాడు. అనంతరం అందులో ఇంజిన్ ఆయిల్ పోసి బ్లోయర్ ద్వారా బర్నర్ కు మంట వచ్చేలా ఏర్పాటు చేశాడు. అంతేకాకుండా ఆయిల్ ను ఆఫ్ చేస్తే బ్యాటరీ ద్వారా నడిచేలా, బ్యాటరీ నడవకపోతే కరెంట్ ద్వారా పని చేసేలా హీటింగ్ ఎలిమెంట్ పెట్టాడు. రూ.3 వేల ఖర్చుతో తన ప్రయోగాన్ని సక్సెస్ చేసి మల్టీ స్టవ్ పై వంటలు వండేలా ఏర్పాట్లు చేసి ఔరా అనిపిస్తున్నాడు. దీంతో మల్లేశ్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా చిన్న స్టవ్ పై 30 కిలోలు, పెద్ద స్టవ్ పై 50 కిలోల వరకు వంట తయారు చేయవచ్చని మల్లేశ్ చెబుతున్నాడు. ఆర్డర్ ఇస్తే ఎన్ని స్టవ్ లైనా తయారు చేసి ఇస్తానని అంటున్నాడు.

# ముగిసిన సంగారెడ్డి పోలీసుల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**ఆసాంతం హోరా, హోరీగా సాగిన టోర్నమెంట్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన క్రీడాకారులకు ఎస్పీ అభినందనలు**

**విజేతలు బహుమతులను ప్రధానం చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**




హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, సంగారెడ్డి ప్రతినిధి:
సంగారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ తెలిజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, టోర్నమెంట్ ఆసాంతం హోరాహోరీగా సాగిందనీ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు రెట్టించిన ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాలని, ఓడిన వారు ఇది ఒక పాఠంగా భావించి, విజయానికై కృషి చేయాలని అన్నారు. ఇలాంటి క్రీడలు మరిన్ని నిర్వంచడం జరుగుతుందని, ఎస్.హెచ్.ఓ లు క్రీడాకారులను ప్రోత్సాహించాలని అన్నారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను మునుముందు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎస్పీ మెడల్స్, పార్టీసిపేషన్ సర్టిఫికెట్ అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, ఎన్-9 బాడ్మింటన్ కోర్ట్ ఓనర్ నాగరాజు, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భట్టుపల్లి పంచాయతీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలు

## పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం జరుగుతోందని ఆరోపిస్తూ గ్రామస్థులు కార్యదర్శి మహేష్‌పై అధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీ ఖర్చుల రికార్డులు కోరగా సరైన సమాచారం ఇవ్వలేదని, 2025--26 సంవత్సరానికి సంబంధించిన క్యాష్‌బుక్ నిర్వహించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పాలకవర్గ అనుమతి లేకుండా నిధుల మళ్లింపుకు ప్రయత్నించడం, సిఎస్ఎఫ్ నిధుల నుంచి రూ.2.18 లక్షలు ఉపసంహరించేందుకు యత్నించినట్లు ఆరోపించారు. అలాగే పాత బకాయిల పేరుతో బిల్లులు పొందేందుకు ప్రయత్నించారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారిపై చర్యలు తీసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని గ్రామస్థులు ఎంపిఓ కు వినతి ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య రక్షణే లక్ష్యం

## హెచ్.పి.వి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో హెచ్ పి వి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణరావు పాల్గొన్నారు. ఎ ఎ ఎఫ్ ఎ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా 14 ఏళ్లు నిండిన బాలికలు సమయానికి వ్యాక్సిన్ తీసుకుంటే భవిష్యత్తులో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ సూచనల మేరకు వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అభిమాన సంఘం రాష్ట్ర, తాలూకా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ డిగ్రీ కళాశాలలో కిచెన్ గార్డెన్‌పై అవగాహన




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "నర్సరి అండ్ గార్డెనింగ్" సర్టిఫికెట్ కోర్సు భాగంగా కిచెన్ గార్డెన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ బి. పద్మాకర్ కిచెన్ గార్డెనింగ్ ప్రాముఖ్యత, ఏర్పాటుచేసే విధానం, కాలానుగుణ కూరగాయల సాగు, కంపోస్ట్ తయారీపై శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి సర్టిఫికెట్ కోర్సులు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. విభాగాధిపతి దేవేందర్ వీరమల్ల తక్కువ ఖర్చుతో గార్డెన్లు అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి. లక్ష్మీ నరసింహం, రిసోర్స్ పర్సన్ అభిత, అధ్యాపకులు నర్సింగరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ మండలంలో అంగన్వాడీ నూతన భవనం ప్రారంభం




హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ప్రాజెక్ట్ పరిధిలోని నజ్రూల్‌నగర్–7 అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా వెల్ఫేర్ అధికారి ఆడెపు భాస్కర్, బసంత్‌నగర్ సర్పంచ్ రిషి రాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు యూనిఫార్ములు పంపిణీ చేయగా, అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, బ్లాక్ కోఆర్డినేటర్, చిన్నారులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పాతబస్తీని ఒవైసీలకు రాసిచ్చారా?: సీఎం రేవంత్‌పై బండి సంజయ్ నిప్పులు





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, మెయిన్ డెస్క్:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం రాత్రి పాతబస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీలో నివసిస్తున్న పశ్చిమ బెంగాల్ వాసులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బెంగాల్‌లో రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలపాలని ఆయన వారిని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపైనే కాకుండా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కూడా బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని, అక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే హైదరాబాద్‌లో ఉంటున్న బెంగాలీలు కూడా బీజేపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం నేతలకు, ముఖ్యంగా ఒవైసీ సోదరులకు 'దాసోహం' అయ్యారని బండి సంజయ్ ఆరోపించారు. పాతబస్తీలో పోలీసులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. "పాతబస్తీని మొత్తం ఒవైసీ సోదరులకు రాసిచ్చారా?" అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి బండి సంజయ్ ప్రశ్నించారు. రాష్ట్ర రాజధానిలో అంతర్భాగమైన ఓల్డ్ సిటీలోనే శాంతిభద్రతలను కాపాడలేని ముఖ్యమంత్రి, మారుమూల ఆదిలాబాద్ వంటి ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేస్తారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. పాతబస్తీలో ఒక చట్టం, మిగతా నగరంలో ఒక చట్టం అమలు చేస్తున్నారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం పక్షపాత ధోరణి వీడాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ పర్యటనలో స్థానిక బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# జాతీయ క్రీడా వేదికపై డోర్నకల్ ప్రతిభా పతాకం - షాట్‌పుట్‌లో శ్రీశాంత్ అగ్రస్థానం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రావిగూడెం గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు చిర్రా శ్రీశాంత్ జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుతూ అరుదైన ఘనతను సాధించాడు. క్రీడలపై చిన్ననాటి నుంచే ఆసక్తి పెంచుకుని క్రమశిక్షణతో సాధన కొనసాగించిన అతను, 2025 డిసెంబర్ 31న నేపాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి షాట్‌పుట్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. శ్రీశాంత్ సాధించిన ఈ విజయం కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా, డోర్నకల్ ప్రాంతానికి, మహబూబాబాద్ జిల్లాకు గర్వకారణంగా మారింది. సాధారణ కుటుంబానికి చెందిన ఈ యువకుడు కష్టపడి సాధించిన ఈ విజయం యువతకు ప్రేరణగా నిలుస్తోంది. గ్రామస్థులు, క్రీడాభిమానులు, స్నేహితులు అతనిపై ప్రశంసల వర్షం కురిపిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని సోమవారం మహబూబాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు శ్రీశాంత్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. అతని కృషి, పట్టుదలను కొనియాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీశాంత్ ఎదుగుదలకు బలమైన అండగా నిలిచిన అతని తండ్రి చిర్ర వెంకన్నను కూడా ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ విజయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, శ్రీశాంత్‌కు మరింత ప్రోత్సాహం, ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. భవిష్యత్తులో



జాతీయ స్థాయిని దాటి అంతర్జాతీయ వేదికలపై కూడా శ్రీశాంత్ దేశానికి కీర్తి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీశాంత్‌ను అభినందించారు.

# మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట

## ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06, శేరిలింగంపల్లి ప్రతినిధి :** చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి (ఎన్ హెచ్65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కి.మి పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులను సిఎంసి కమిషనర్ సృజన, డీసీ శశిరేఖ, సిసిపి వెంకన్న (ప్రాజెక్ట్స్) ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారి (ఎన్ హెచ్ 65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కిలోమీటర్లు పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుడదని, త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చుట్టుపక్కల కాలనీ వాసులకు ,ప్రజలకు సాంత్వన చేకూరేల పనులు చేపడుతామని, ఎన్నో ఏండ్ల సమస్య త్వరలోనే తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని అదేవిధంగా మౌలిక



వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్ఇ శ్రీలక్ష్మి,ఈఈ నామ్యా, డిఇ శిరీష, ఎ.ఇ శివ కృష్ణ యాదవ్, డిఇ శ్రీదేవి , టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసిపి రాణి, టిపిఎస్ రమేష్ మరియు నాయకులు అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి, అంజద్ , కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యధిక సైన్యం కలిగిన దేశాలు ఇవే.. మారిన లెక్కలు..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 06 :**
2026 నాటికి అతిపెద్ద సైన్యం (క్రియాశీల, రిజర్వ్, పారామిలిటరీ సహా) నిర్వచనం మారింది. దేశాలు ఇప్పుడు భారీ రిజర్వ్ బలగాలు, పారామిలిటరీ యూనిట్లు, సమీకరణ సామర్థ్యాలను కలిగి ఉండి, మొత్తం సైనిక సంఖ్యను గణనీయంగా పెంచుతున్నాయి. ఈ సమగ్ర గణాంకాల ఆధారంగా, ఒక దేశ రక్షణ సామర్థ్యాన్ని, సన్నద్ధతను విస్తృతంగా చూడవచ్చు. 2026లో ప్రపంచంలోని అతిపెద్ద సైనిక మానవ వనరుల జాబితా ఇది.

1. బంగ్లాదేశ్: 7,004,000 మంది సిబ్బందితో బంగ్లాదేశ్ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. క్రియాశీల, రిజర్వ్ బలగాలు, పారామిలిటరీ నిర్మాణాలు, బలమైన అంతర్గత భద్రతా నెట్‌వర్క్‌తో ఇది బలంగా ఉంది.

2. వియత్నాం: 5,750,000 మంది సిబ్బందితో వియత్నాం రెండో స్థానంలో ఉంది. ఆసియాలో విస్తృతమైన రిజర్వ్ వ్యవస్థ, సామూహిక సమీకరణ, భూభాగ రక్షణ దీని సైనిక ప్రాధాన్యతలు.

3. ఉక్రెయిన్: 5,000,000 మంది సిబ్బందితో ఉక్రెయిన్ మూడవ స్థానంలో నిలిచింది. కొనసాగుతున్న భద్రతా సవాళ్ల కారణంగా దేశ సైనిక మానవశక్తి గణనీయంగా పెరిగింది. క్రియాశీల సిబ్బంది, రిజర్వ్‌లు ఇందులో ఉన్నాయి.

4. భారత్: 4,900,000 మంది సిబ్బందితో భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద సాయుధ బలగాలలో ఒకటి. పెద్ద స్థిర సైన్యం, విస్తృత రిజర్వ్‌లు, అంతర్గత భద్రత, సరిహద్దు కార్యకలాపాలకు పారామిలిటరీ మద్దతు దీనికి బలం.



5. దక్షిణ కొరియా: 3,650,000 మంది సిబ్బందితో దక్షిణ కొరియా ఐదవ స్థానంలో ఉంది. తప్పనిసరి సైనిక సేవ, బలమైన రిజర్వ్ దళాలతో వ్యవస్థీకృత రక్షణ వ్యవస్థ ఏర్పడింది, ఇది ప్రాంతీయ భద్రతా సమస్యలను ప్రతిబింబిస్తుంది.

6. రష్యా: 3,600,000 మంది సిబ్బందితో రష్యా ఆరవ స్థానంలో నిలిచింది. రిజర్వ్‌లు, పారామిలిటరీ బలగాల మద్దతుతో పెద్ద సైనిక శక్తిని నిర్వహిస్తోంది. మానవశక్తి పరంగా ఇది ప్రపంచంలోనే విస్తృతమైన రక్షణ వ్యవస్థ.

7. చైనా: 3,100,000 మంది సిబ్బందితో చైనా ఏడవ స్థానంలో ఉంది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేతృత్వంలో భారీ సైనిక వ్యవస్థను కలిగి ఉంది. అవసరమైతే వేగంగా విస్తరించడానికి క్రియాశీల దళాలు, రిజర్వ్ విభాగాలు సిద్ధం.

8. యునైటెడ్ స్టేట్స్: 2,100,000 మంది సిబ్బందితో యునైటెడ్ స్టేట్స్ ఎనిమిదవ స్థానంలో ఉంది. ఇది అత్యంత అధునాతన క్రియాశీల సైనిక దళాన్ని రిజర్వ్ విభాగాలు, నేషనల్ గార్డ్‌తో మిళితం చేస్తుంది. మానవశక్తిలో తక్కువైనా, సాంకేతికంగా అత్యంత అభివృద్ధి చెందినది ఇదే.

9. ఉత్తర కొరియా: 1,960,000 మంది సిబ్బందితో ఉత్తర కొరియా తొమ్మిదవ స్థానంలో ఉంది. ప్రపంచంలో అత్యంత సైనికీకరణ చేయబడిన సమాజాలలో ఇది ఒకటి. దీని జనాభాలో ఎక్కువ భాగం క్రియాశీల సేవ, రిజర్వ్‌లు, పారామిలిటరీ దళాలలో భాగం.

10. తైవాన్: 1,930,000 మంది సిబ్బందితో తైవాన్ పదవ స్థానంలో ఉంది. తప్పనిసరి సేవ, వ్యవస్థీకృత రిజర్వ్ సిస్టమ్ మద్దతుతో బలమైన రక్షణ వైఖరిని నిర్వహిస్తుంది. దీని వ్యూహాత్మక భద్రతా వాతావరణానికి ఇది కీలకం.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.